


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

నవంబర్ 13-19, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 38 | పేజీలు : 10


# ఏయూ 98 సంవత్సరాలు జ్ఞాపకాలు



**డిసెంబర్ 17న పూర్వవిద్యార్థుల సమ్మేళనం**

**-ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ నారాయణమూర్తి**

**-2023 ఏప్రియల్ 26 నుంచి శతాబ్ది ఉత్సవాల సమాహరణ కార్యక్రమాలు**

**98ఏళ్లలో ఎంతో మందిని తీర్చి దిద్దిన ఘనత ఏయూది**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశాన్ని డిసెంబర్ 17న నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సంవత్సరం పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు

తరువాయి 8 లో

## ఏయూకు త్రీ స్టార్ ర్యాంకింగ్



ఏయూ న్యూస్, నవంబర్ : జాతీయ స్థాయిలో కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్ (ఐఐసీ) ర్యాంకింగ్స్‌లో ఆంధ్ర విశ్వ విద్యాలయానికి త్రీ స్టార్ ర్యాంకింగ్ సాధించినట్లు ఏయూ ఐఐసీ ఛైర్మన్ హెచ్ పురుషోత్తమ్ తెలిపారు. కేంద్ర మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ వీటికి సంబంధించిన ర్యాంకులను విడుదల చేశారని తెలిపారు. ఏయూ మొదటి సంవత్సరమే ప్రతి భ చూపినట్లు వివరింయారు. జాతీయ స్థాయిలో ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వ విద్యా సంస్థల్లో తొలి 5 సంస్థలలో ఒకటిగా ఏయూ నిలిచిందని పేర్కొన్నారు. ఎంటర్ పెన్యూర్ షిప్, ఇన్నోవేషన్ వసతులు, ప్రోత్సాహం, తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకొని ఈ ర్యాంకింగ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఏయూ ఇంక్యూబేషన్ కౌన్సిల్,(ఆ-హబ్) భారత దేశంలోనే అతి పెద్ద సమీకృత ఇంక్యుబేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ఏయూ పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐఐసీ సభ్యులను వీసీ, రిజిస్ట్రార్‌లు అభినందించారు.

## నిరంతర అభ్యంతరంతోనే అభివృద్ధి




**ఆలోచనలే గుర్తింపును అవకాశాలను ఇస్తాయి.**

**యువత ఉపాధిని సృష్టించే స్థాయికి ఎదగాలి**

**ఇదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

వార్త 8వ పేజీలో

## వాగెనింగెవ్ యూనివర్సిటీ తో కలసి పనిచేసేందుకు చర్చలు

**త్వరలోనే వాగెనింగెవ్ యూనివర్సిటీతో ఎంఓయూ**

**త్వరలో పాడేరు కేంద్రంగా నైపుణ్య శిక్షణా కేంద్రం**

**యువతను పారిశ్రామిక వేత్తలుగా నిలపడమే ఏయూ ప్రధాన ధ్యేయం**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

వార్త 8వ పేజీలో




## అందమైన భవిష్యత్తుకు బాటలు వేయండి




**ఆలోచనలే నేటి తరానికి నిజమైన పెట్టుబడి**

**ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి యువత ఎదగాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**

ఏయూ న్యూస్, నవంబర్ : అందమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్యార్థులను నేటి నుంచి కృషిచే యాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన స్వాగత సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఆలోచనలే నేటి తరానికి నిజమైన పెట్టుబడిగా నిలుస్తాయన్నరు. ప్రతీ విద్యార్థి ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాల నే లక్ష్యంతో విశ్వవిద్యాలయం పనిచేస్తున్న విధానం వివరించారు. ఏయూలో ఇంక్యు బేషన్, స్టార్టప్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంత ర్జాతీయ విశ్వవిద్యాలైన మిస్సోరి, యూని వర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా, పర్డు యూనివర్సిటీతో అవగాహన ఒప్పందాలు చేసుకుని సంయుక్తంగా కోర్సుల నిర్వహణ చేపడతామన్నారు. అనుభవపూర్వక విద్యను అందించడానికి వర్సిటీ పూర్తిస్థాయిలో కృషిచేస్తున్న విధానం తెలియజేశారు.

విద్యార్థులు ఆల్‌రౌండ్ స్కిల్స్‌ను పెంపొందించుకునే ప్రయత్నం చేయాలన్నారు. కోర్ బ్రాంచ్‌ల విద్యార్థులకు సైతం ఐటి కోర్సులను భాగం చేస్తున్నామన్నారు. గ్రీన్ కెమిస్ట్రీ, ఇండస్ట్రీ 4.0 అంశాలను సిలబస్‌లో చేర్చడం జరిగిందన్నారు. భయంలేని అభ్యసన వాతావరణాన్ని ఏయూలో అందిస్తామన్నారు. సృజనాత్మకంగా ఆలోచన చేస్తూ పనిచేయాలని సూచించారు. ఇంజనీరింగ్

తరువాయి 8 లో

## జ్ఞానాన్ని అందించే కేంద్రాలు గ్రంథాలయాలు

**డిజిటల్ సాంకేతికతను జోడిస్తాం**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




ఏయూ న్యూస్, నవంబర్ : జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా గ్రంథాలయాలు నిలుస్తాయని ఏయూ వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ డాక్టర్ వి.ఎస్.కృష్ణా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ తాళపత్రాలలో ఉన్న జ్ఞాన సంపదను పరిరక్షించే ప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేయడం

తరువాయి 3 లో

# ఈ వారం డాక్టరేట్లు

## లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్‌లో ప్రసాద్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని లైబ్రరీ అండ్ ఇన్‌ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పరిశోధక విద్యార్థి మైలపిల్లి శ్రీనివాస ప్రసాద్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య డి. ధనరాజ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను శ్రీనివాస ప్రసాద్‌కు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో శ్రీనివాస ప్రసాద్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## వృక్షశాస్త్ర విభాగంలో మాధురికి డాక్టరేట్




**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో నిలాపు మాధురికి డాక్టరేట్ లభించింది. ఆచార్య ఎస్.బి. పడాల్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాధురికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## సోషల్ వర్క్ విభాగంలో రాణికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం సోషల్ వరన్క్ విభాగంలో శివకోటి రాణికి డాక్టరేట్ లభించింది. ఆచార్య పి. అర్జున్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో రాణికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## వృక్షశాస్త్రంలో గాయత్రిదేవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్ :** అమలాపురం ఎస్‌కెబిఆర్ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు నగభీరి గాయత్రి దేవికి డాక్టరేట్ లభించింది. ఏయూ వృక్షశాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ డి. సంధ్యా దీపిక పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గాయత్రి దేవికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## ఆంగ్ల విభాగంలో గౌరీ శంకరరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో పొదరాడ గౌరీ శంకరరావుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య టి.నారాయణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను గౌరీ శంకరరావుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గౌరీ శంకరరావుకు పిహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## హ్యుమన్ జెనెటిక్స్‌లో డాక్టర్ పీలా జగన్నాథరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో హ్యుమన్ జెనెటిక్ విభాగంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పీలా జగన్నాథరావుకు డాక్టరేట్ లభించింది. డాక్టర్ ఎ.లక్ష్మీ కల్పన, డాక్టర్ జి.సుధాకర్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి జగన్నాథరావుకు పీహెచ్‌సీడీ ప్రొసీడింగ్స్ అందజేసి క్ష్మిబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో మద్ది రేవతికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో మజ్జి రేవతికి డాక్టరేట్ లభించింది. ఆచార్య డాక్టర్ కె.రమాసుధ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మజ్జి రేవతికి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందనలు తెలిపారు.

## కెమికల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్.ఎం. కళ్యాణికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్** :ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజినీరింగస విభాగంలో రాల్లపల్లి మహలక్ష్మీ కళ్యాణికి డాక్టరేట్ లభించింది. డాక్టర్ ఎం. తుకారామ్ బాయ్, డాక్టర్ సీహెచ్ ఆశా ఇమ్మానుయేలు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

## ఆర్థిక శాస్త్ర విభాగంలో రాధాకృష్ణకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్** :ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్థిక శాఖ విభాగంలో తీడ రాధాకృష్ణకు డాక్టరేట్‌లభించింది. ఆచార్య కె. పరమేశ్వరరావు, డాక్టర్ డి. ఆశాలత పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.










# మేథో హక్కుల పరిరక్షణ ఎంతో అవసరం

## అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్‌లు

## పెంచుతాంరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ఏయూ న్యూస్, నవంబర్ : మేథో హక్కుల పరిరక్షణ ఎంతో ఆవశ్యకత అవసరమని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గడివాడ అమర్‌నాథ్ అన్నారు. నవంబర్ 14న ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ సెంటర్ ఫర్ ప్రాపర్టీరైట్స్ ఆ-హబ్, నోవెల్ పేటెంట్ సర్వీసెస్, ఎస్‌టిపిఐ, ఎంఎస్‌ఎంఈ-డిఐ, ఏఎంటిజెడ్, ఎన్‌ఆర్‌డిసి సంయుక్తంగా నిర్వహించిన ఇంటలెక్ట్యువల్ ప్రాపర్టీ రైట్స్(ఐపిఆర్) కీ ఫర్ అకడమిక్ అండ్ ఇండస్ట్రీ ఎక్సలెన్స్ ఇన్ ఎపి జాతీయ వర్క్ షాప్‌లో మంత్రి గుడివాడ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ప్రత్యేకతను సంతరించుకొని తయారవుతున్న వందాలి ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపునకు దరఖాస్తామన్నారు. ఇప్పటికే అరకు కాఫీ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిందన్నారు. ఇటీవల రాష్ట్రానికి వచ్చి జర్మనీ దౌత్యవేత్త వివిధ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులలో అరకు కాఫీ దర్శన మిచ్చిందని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి తెలియజేశారన్నారు. ఈ విషయం విని ముఖ్య మంత్రి ఎంతగానో ఆనందించారని తెలిపారు. అనకా పల్లి బెల్లం, ఉప్పాడ చీరలు, ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో ట్రేడ్ మార్క్ జిఐ గుర్తింపు సాధించే ఉత్పత్తులు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐపీ బడ్డీ లోగోను ఆవిష్కరించారు. మేథో హక్కులను సంబంధించిన 24 గంటలూ సందేహాలు నివృత్తి చేసే వాట్సాప్ నంబర్‌ను మంత్రి విడుదల చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గత మూడు సంవత్సరాల కాలంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మార్గదర్శకంలో అద్వితీయ మైన ప్రగతిని సాధించిందన్నారు. మేథో హక్కుల అంశంలో నేడు ఏయూ అందించే మార్గందర్శకం మరింత ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్, ఐపీఆర్ ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరప్పు, శుభజిత్ సహా పలువురు ప్రసంగించారు.

# ఆచార్య శోభశ్రీకి దువ్వూరి సుబ్బమ్మ-2022 పురస్కారం



## దువ్వూరి త్యాగాలు నేటి తరానికి ఆదర్శం కావాలి వైసీసీనాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య తాడి శోభశ్రీకి శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మ స్మారక అవార్డు 2022 లభించింది. ఈ మేరకు కడియంలో నవంబర్ 15న దువ్వూరి సుబ్బమ్మ 143వ జయంతి సందర్భంగా శోభశ్రీని వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఘనంగా సత్కరించి, అవార్డు ప్రదానం చేశారు. ముందుగా దువ్వూరి సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడు తూ ఆచార్య శోభశ్రీ గత 35 సంవత్సరాలుగా దేశ విదేశాల్లో పర్యటించి, విద్యావేత్తగా, అధికారిగా ఎన్నో సేవలం దించి, విద్యా వితరణ, సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆచార్య శోభశ్రీకి ఈ అవార్డు అందజేయడం సముచితమని విజయలక్ష్మి పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధురాలు దువ్వూరు సుబ్బమ్మ త్యాగాలు నేటి సమాజానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దువ్వూరి సుబ్బమ్మ తన యావదాస్తిని దేశ స్వాతంత్ర్య ఉద్యమం కోసం వెచ్చించి దేశభక్తురాలిగా కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సుబ్బమ్మ ఎన్నో సార్లు జైలుకు వెల్లారని తెలిపారు. అవార్డు గ్రహీత ఆచార్య శోభశ్రీ మాట్లాడుతూ దువ్వూరి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానన్నారు. ఆమె చరిత్ర చేసిన సేవలు త్యాగాలు నేటి తవిద్యార్థులకు తెలిసే టట్టు చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, కడియం ఉప సర్పంచి వెలుగుబంటి రఘురాం, తోరాటి వసంతరావు, చెల్లపిల్ల వెంకట శాస్త్రి, కళాసేవా సమితి అధ్యక్షుడు అడపా సుబ్రహ్మణ్యం, ఎంఈఓ వి. లజపతిరాయ్, బ్రాహ్మ సంఘం నాయకులు వేదాంతం నాని, రాంబాబు, అద్దంకి రాజయోన, మద్దాల అను, గుర్రాల కస్తూరి దేవి తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఏయూ పూర్వ విద్యార్థులు ఎంపిక



యూజిసి వారు నిర్వహించిన నెట్ పరీ క్షలో ఆంధ్ర విశ్వవిద్యా లయం తెలుగు శాఖ పూర్వవిద్యార్థులు ఉప్పాడ లీలా ప్రసాద్(2017-19), యండమూరి సంతోషి(2019-21) ఇరువురూ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ కు అర్హత సాధించారు. అదేవిధంగా పూర్వ విద్యార్థిని తుమ్మ భాగ్యశ్రీ(2019-21),గొట్టాపు లావణ్య (2020-2022), ప్రస్తుతం మూడో



సెమిస్టర్ చదువుతున్న గొంటి బాబ్జి ముగ్గురూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు అర్హత సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులందరినీ శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు గారు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థుల ఎదుట నిలిపి వారిని అభినందిస్తూ ఇటువంటి విజయాలు పూర్వకాలంలో జరిగాయని చెప్పారు.అందులో భాగంగా మూడో సెమిస్టర్ చదువుతున్నప్పుడే జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ సాధించిన యర్రంశెట్టి మణికంఠ, కొప్పుశెట్టి కుశరాజు,గెడ్డాపు జానకిరామ్ వంటి పూర్వ విద్యార్థులు గురించి ప్రస్తావించారు. ఇటువంటి విజయాలు ఇంకా మున్ముందు సాధించడానికి శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు,ఇతర బోధనా సిబ్బంది సహాయసహకారాలు అందిస్తారని తెలియజేశారు. అర్హత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు డా.అయ్యగారి సీతారత్నం,డా.యోగి వెంకటేశ్వర్లు, డా.ఎ.ఈశ్వరమ్మ, డా.బూసి వెంకట స్వామి, డా.కె.రత్నశేఖర్, డా.పి.లావణ్య అభినందనలు తెలియజేశారు.

# ఎంటర్‌ప్ర్యూనర్‌షిప్‌ను కెరియర్‌గా మార్చుకోవాలి



## గ్లోబల్ యూనివర్సిటీగా ఏయూ నిలుస్తోంది విద్యను, పరిశ్రమలను అనుసంధానం చేస్తున్నాము రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్

ఏయూ న్యూస్, నవంబర్ :ఎంటర్‌ప్ర్యూ నర్‌షిప్‌కు కెరియర్‌గా మార్చుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని గ్లోబల్ యూనిరవ్సిటీగా నిలుపుతున్నామన్నారు. నేడు ఏయూలో 58 దేశాలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశించడం జరుగుతోందన్నారు. విద్య రంగాన్ని, పరిశ్రమలతో అనుసంధానించే ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. విద్యతో సమానంగా సృజనాత్మకత, కళలను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. వాస్తవిక సమాజంతో అనుసంధానం కావడం ఎంతో అవసరమన్నారు. విద్యలో నాణ్యతను పెంపొందించడానికి నిరంతరం కృషి జరుగుతోందన్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఏయూతో కలసి పనిచేయడానికి ముందుకు రావడం దీనిని నిదర్శనమన్నారు.

డిజిఫాక్ సంస్థ సిఈఓ అమల్ రాజ్ మాట్లాడుతూ మనసుపెట్టి చదవాలన్నారు. ఇంజనీరింగ్‌లో నాలుగు సంవత్సరాల కాలం భవిష్యత్ జీవితానికి పెట్టుబడిగా నిలుస్తుందన్నారు. శాస్త్ర సంబంధ అంశాలను ప్రశ్నించడం, నేర్చుకోవడం ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. నైపుణ్యాలను పెంచుకుంటేనే అవకాశాలు లభిస్తాయనే వాస్తవం గుర్తించాలన్నారు.

కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరప్పు, డాక్టర్ రవి సరిపల్లి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఏయూ ఆధీనంలోకి రూ.250 కోట్ల భూమి



వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి పూర్వ విద్యార్థులు సర్వత్రా ప్రశంశలు

### 60 ఏళ్లుగా ఆక్రమణలలో ఉన్న ఏయూ భూములు
### వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చొరవతో ఏయూ ఆధీనం
### త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుండి పోలమాంబ ఆలయం వరకూ
### 2.8 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ స్వాధీనం
### సరిహద్దులు నిర్ణయించి ప్రహారీ నిర్మాణంతో ఆక్రమణలకు చెక్

**ఏయూన్యూస్,నవంబర్** : అన్యాక్రాంతమైన భూములను ఆంధ్రా యూనివర్సిటీ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆ భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఏయూ స్థలం ప్రహరీ గోడను పగుల తీసి ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారి వద్ద ఆ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవు. చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు స్వాధీనం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏయూ పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు నగర పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు.విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ పాత సీబీఐ జంక్షన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ సువిశాలమైన భూమి ఉంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారికి ఆనుకొని ఉన్న విలువైన స్థలాన్ని కొందరు ఆక్రమించి అనధికారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కారుషెడ్లు, వివిధ దుకాణాలు, టీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తూ అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ విచ్చల విడిగా ఆక్రమించుకొని ఇటువంటి వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏయూ అధికారులు మరో సారి జీవీఎంసీకి ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను అక్టోబర్ 31న తొలగించారు. పెద వాల్తేరు పోలమాంబ ఆలయానికి ఆనుకొని ఏయూకు 2.8 ఎకరాలు భూమి ఉంది. 1941లోనే దీనిని నిర్ణీత రుసుము చెల్లించి కొనుగోలు చేసింది. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అప్పటి నుంచి ఆభూమి ఏయూ స్వాధీనంలోనే ఉంది. టౌన్ సర్వే రిజిస్టర్ ప్రకారం ఈ భూములు ఏయూకు చెందినవేనని 1989 నాటి అడంగల్ కాపీలు ఏయూ వద్ద ఉన్నాయి.1992లో ఈ స్థలాన్ని ఆక్రమించు కోవడానికి ప్రయత్నించిన కొందరు కోర్టుకు వెళ్లగా స్పెషల్ కోర్టు ఏయూకు అను కూలంగా తీర్పు ఇచ్చిం ది. 1993 ఫిబ్రవరి 16న తహసీ ల్దార్ స్వయంగా ఇక్కడ ఉన్న తాటాకు ఇళ్లను తొలగించారు. ఆక్రమణదారులైన కుందం అప్పారావుతో పాటు, మరో 13 మంది నుంచి భూమిని స్వాధీనం చేసుకొని ఖాళీ స్థలాన్ని ఏయూకు అప్పగించారు. దీనిపై ఏయూకు సర్వహక్కులు ఉన్నాయంటూ తహసీల్దార్ ఏయూకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చారు. పెట్రోలు బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారి విస్తరణకు ఏయూకు చెందిన ఈ స్థలం నుంచే కొంత భూమిని జీవీఎంసీకి అప్పగించింది. దీనికి పరిహారంగా ఏయూకు జీవీఎంసీ ప్రత్యామ్నాయ భూమిని సైతం ఇచ్చింది. అందులోనే ఏయూ అంతర్జాతీయ విద్యార్థినులకు హాస్టల్ సముదాయాన్ని నిర్మించింది.



ఆంధ్రా యూనివర్శిటి ప్రగతి పెరగాలంటే క్యాంపస్ చాలా అందంగా తీర్చి దిద్దాల్సి ఉంటుంది. ఈ నెపథ్యంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన శైలిలో ప్రగతి బాటను పట్టించారు. ఆంధ్రాయూనివర్శిటిని అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల పోలమాంబ గుడి వద్ద విద్యా హాస్టల్ సమీపంలో ఏయూ స్థలాలు ను చాలా మంది వ్యక్తులు ఆక్రమించారు. ఈ స్థలాలను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో వర్సిటి స్థలాలు ఆక్రమణ దారుల నుంచి వర్సిటికి స్థలాలు తీసుకు రావడం మంచి పరిణామం, రాబోయే వీసీలకు కూడా ఆచార్య ప్రసాదరెడ్డి మార్గదర్శకులు అవుతారు. ఎడ్యుకేషన్ కు ఎక్కు ప్రాధాన్యత ఇస్తూ వివిధ ప్రముఖ సంస్థలతో పరస్పర అవగాహన కల్పించడం వలన వర్సిటి ప్రగతి కూడా మరింత పెరిగింది. ఇది మంచి ఎచీవ్ మెంట్, యూనివర్సిటిని చక్కగా తీర్చిదిద్దుతున్నారు. ఈ విధానం వలన విదేశీ విద్యార్థులకు ఎంతో మంది చదివేందుకు ఇష్టపడతారు. ఆంధ్రాయూనివర్శిటి చుట్టూ ఉన్న, కారు షెడ్లు, వివిధ షాపులు, బడ్డీషాపులు తీయించి వర్సిటి క్లీన్ క్యాంపస్ గా పేరు తెచ్చారు. విదేశీ యూనివర్శిటి స్థాయిలో కన్పించే విధంగా చర్యలు తీసుకోవడం పట్ల మంచి పరిణామం, ఈ విధానానికి నేను సమర్థిస్తున్నాను. ఇంకా బడ్డీషాపులు తీయించాల్సి ఉంది. వీటిని కూడా తీసి వెసినట్లు అయితే వర్సిటి ప్రాగణం ప్రశాంత వాతావరణం చేకూరుతుంది. సమాజానికి మంచి కాన్సెప్ట్‌ను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అందించారు. స్థలాలు ఆక్రమించినట్లు అయితే ఎప్పటికైనా హక్కుదారులకు వెళ్లుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఏయూ వీసీ ప్రసాదరెడ్డి వారికి ఎపి చాంబర్ తరపున, శ్రావణిషిప్పింగ్ తరపున సహకారం అందించేందుకు ఎల్లప్పుడు ముందుంటాను.

– శ్రీ సాంభశివరావు, మేనేజింగ్ డైరెక్టర్, శ్రావణ్ షిప్పింగ్ సర్వీస్, విశాఖపట్నం



ఆంధ్రవిశ్వవిద్యాలయం స్థలాలు మరలా వెనక్కి రప్పించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సామర్థ్యం, సాహసోపేతమైన చర్య చెప్పలేనిది. ఎందుకంటే నేను వీసీగాను, ఆచార్య ప్రసాదరెడ్డి రిజిస్ట్రార్ గా ఉన్న సమయంలో చాలా సార్లు ప్రయత్నాలు చేసాం. ఇవన్ని చాలా వరకు ప్రయత్నం వరకే మిగిలి పోయాయి. కోట్లాది రూపాయలు స్థలం ప్రభుత్వ సహకారం తో రప్పించి తీసుకు రావడం చాలా మంచి నిర్ణయం. ఎం.వి.పి లో 3.5 ఎకరాలు కూడా గతంలో ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాం. అక్కడ ఇంటర్నేషనల్ హాస్టల్ ఏర్పాటు చేసారు. అప్పట్లో హాస్టల్ ఖాళీ స్థలం నుంచి రహదారి అడిగారు. దానికి తాము అంగీకరించ కుండా హాస్టల్ భవనం ఏర్పాటు చేసాం. శివాజీ పాలెం గేట్ నుంచి కాలేజి నిర్మాణం చేసి అడ్డుగా భవన నిర్మాణంచేసాం. బీచ్ రోడ్డు లో కూడా జివిఎంసి పార్కింగ్ ఆ స్థలం ఇవ్వాలని అడిగారు. అక్కడ కన్వెన్సెన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్టోన్ వేసాం. వర్సిటి స్థలాలు ప్రోటక్ట్ అయినప్పటికి పోలమాంబ గుడి వద్ద స్థలాలు గత 60 ఏళ్లనుంచి ఆక్రమణకు గురి అవుతూనే వస్తున్నాయి. వీటిని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సహసోపేతంగా వర్సిటికి తీసుకు రావడం మంచి పరిణామం

– ఆచార్య బీల సత్యనారాయణ, ఏయూ పూర్వ వీసీ



ఆంధ్రవిశ్వవిద్యాలయం భూముల పరిరక్షణ లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తీసుకున్న నిర్ణయం ఎంతో కీలకమైంది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు. విశ్వ విద్యాలయం భూములు గత 65 ఏళ్లుగా ఆక్రమణల్లో ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకొని పరిరక్షించారు. అలాగే ఈ స్థలాల్లో ప్రహారీకి బదులు విద్యార్థులకు పనికి వచ్చే విధంగా పెద్ద ఆడిటోరియం గాని, క్లాస్ రూములు గాని నిర్మాణం చేపట్టాలని కోరారు.

–డాక్టర్ . రామకృష్ణ రిటైర్డు,
ఏయూ పూర్వ విద్యార్థి



ఆంధ్ర విశ్వవిద్యాలయం భూములు వెనక్కు తీసుకు రావడం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికే చెల్లింది. రూ.250కోట్ల విలువ చేసే ఏయూ భూమిని వెనక్కు తీసుకోవడం ప్రశంశ నీయం. ఈయన తప్ప మరెవరూ ఇటువంటి సాహసం చేయలేకపోయారు. రాబోయే కాలంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఏయూలో భవన నిర్మాణాలకు భూము లు అవసరం. ఈ భూముల్లో భవన నిర్మాణం చేపట్టి మరళా కబ్జా కాకుండా చూడాల్సిన అవస రం ఉంది. ఏయూ వైస్ ఛాన్సలర్‌కు ఎటువంటి సహకారం అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం.

–డాక్టర్ పి.ఏసు పాదం,
లవ్ కేర్ మినిస్ట్రీ అధినేత



ఆంధ్రా యూనివర్సిటి స్థలాలు కబ్జాకోరలనుంచి కాపాడిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. పప్రాదరెడ్డి నిర్ణయం చాలా గోప్పది. ఎంతో సామర్థ్యం ఉండేనే గాని ఆక్రమణ దారులనుంచి వెనక్కి రప్పించ లేం, ఆచార్య ప్రసాదరెడ్డి చేసి సహసోపేతమైన నిర్ణయం తీసుకుని 250 కోట్లు విలువ చేసే స్థలం కాపాడి అక్కడ క్రీడా కోర్టులు వాలీబాల్ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వర్సిటిలో క్రీడా స్థలం 34 ఎకరాలు పైగా అందుబాటులోకి ఇటీవల తెచ్చారు. ఇది కూడా చాలా మంచి నిర్ణయం వర్సిటి అభివృద్ధికి కృషి చేస్తున్న వీసీ ని అభినందించారు. మంచి పనులు చేసిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది. మద్దిల పాలెం గేటువద్ద తుప్పలు తో నిండి ఉండేది. విద్యార్థులకు ఆడుకునేందుకు క్రీడా స్థలం ఏర్పాటు చేయడంతోపాటు మూడు అడుగులు మేర ఇటీవల మట్టి తోలించి మంచి క్రీడా ప్రాంగణంగా తయారు చేయడం కూడా చాలా మంచి నిర్ణయం, తామంతా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.

–ఎన్. సూర్యారావు, జిల్లా క్రీడాధికారి, చీఫ్ కోచ్



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉద్యోగులు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ప్రశంశలు కురిపించారు. ఏయూ భూములు పరిరక్షించడం ఆయనకే చెల్లిందని, ద గ్రేట్ వీసీగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఏయూ టీచింగ్, నాన్ టీచింగ్‌లో పర్మినెంట్ ఉద్యోగులు, టైం స్కేల్, 28 డేస్, కాంట్రాక్ట్ బేస్, డైలీ వేజ్, పార్ట్ టైం ఉద్యోగులు ప్రశంశలు కురిపించారు. ఇటీవల తుప్పలు డొంకలతో ఉన్న 72 ఎకరాలు ఏయూ ఆధీనంలోకి తీసుకు వచ్చిన ఘనత అలాగే ఉండగా మరళా రూ.250 కోట్ల విలువైన 2.8 ఎకరాల భూములు ఏయూ ఆధీనంలోకి తీసుకు రావడం డైనమిక్ వీసీకే చెల్లింది.

– ఏయూ ఉద్యోగులు



ఆక్రమించిన ఆంధ్రా యూనివర్సిటీ భూములు పరిరక్షించడం పెద్ద ఎచీవ్‌మెంట్, డైనమిక్ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికే చెల్లించి. భావి తరాలకు యూనివర్సిటీలో చదువుకొనేందుకు భవన సదుపాయం ఎక్కువగా ఉండాలి. ఈ నెపథ్యంలో ఆక్రమణకు గురైన భూములు వెనక్కు తీసుకొని పరిరక్షించారని, ఈ వీసీ తప్ప ఎవ్వరూ పరిరక్షించలేరన్నారు.

000



ఆక్రమించిన ఆంధ్రా యూనివర్సిటీ స్థలాలు వెనక్కు తీసుకోవడం ప్రశంశనీయమని, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని అభినందించారు. ఇల్లీగల్ ఆక్యుపేషన్‌ను తొలగించి, ఏయూ ఆధీనంలోనికి తీసుకు రావడం సర్వత్రా అభినందనీయం. ఒక సారి యూనివర్సిటీని, పరిసర ప్రాంతాలను సందర్శిస్తానని విష్ణుకుమార్ రాజు కోరారు. ఇందుకు వీసీ ఆహ్వానించారు.

– విష్ణుకుమార్ రాజు, పూర్వ ఎమ్మెల్యే
విశాఖ ఉత్తర నియోజకవర్గం



ఏయూ స్థలాలు పరిరక్షించడంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి సాహసోపేతం, చాలా మంది వైస్ ఛాన్సలర్లు వచ్చారు కానీ చూసి చూడనట్లు వదిలేసారు. ఈ వీసీ వర్సిటి స్థలాలు పరిరక్షించారు. ఎక్కడైనా ఏయూ స్థలాలు ఆక్రమించినట్లు అయితే వెంటనే ఆక్రమణలు తొలగించాలి, ఇది ప్రజా యూనివర్శిటి పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేస్తారు. ఎంతో మంది మేధావులు ఇక్కడ చదివి ఉన్నత స్థానాల్లోకూడా ఉన్నారు. ఇలాంటి వర్సిటి స్థలాలు ఆక్రమించడం మంచిది కాదు. మన ఇంటి వద్ద స్థలం ఎవరైనా ఆక్రమిస్తే వదిలేస్తామా, అలాగే వర్సిటి స్థలం ఆక్రమణలకు గురి కాకుండా చూసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ధన్యవాధాలు. ఇటీవల ఏయూ సౌత్ క్యాంపస్‌లో తుప్పలు తొలగించి క్రీడా స్థలంగా తీర్చిదిద్దారు. ఎవరూ ఊహించలేదు, అక్కడ 34 ఎకరాలు స్థలం ఉంటుందని, వర్సిటి విద్యార్థులు, స్థానిక విద్యార్థులు ఆటలాడేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. వర్సిటిలో తప్ప ఎక్కడ ఆటలాడేందుకు స్థలం కరువైంది. ఈ స్థలంలో ఫుట్‌బాల్, హాకీ మైధానాలు, సైక్లింగ్ స్టేడియం ఏర్పాటు చేయాలని వైస్ ఛాన్సలర్ వారికి కోరుతున్నాను.

–పి. గోపాలకృష్ణ యాదవ్,
పోర్టు ఉద్యోగి,
ఎన్ఐఎస్ ఫుట్‌బాల్ కోచ్ విశాఖపట్నం.



ఆంధ్రా యూనివర్సిటీఆంధ్రా యూనివర్సిటీఏయూ లో గత 26 ఏళ్లు నుంచి సర్వీస్ చేస్తున్నానుఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వచ్చిన తర్వాత వర్సిటి ఆస్తులను కాపాడారు. ఇంతవరకు ఎవరి మట్టుకు వారి ఆస్తులను దోచుకుంటుఉండే వీసీ ప్రసాదరెడ్డి వర్సిటి భూమిని కబ్జాకారులను కాపాడారు.పోలమాంబ గుడి వద్ద కబ్జాకు గురైన స్థలాలను కాపాడి మరలా వర్సిటి వెనక్కి రప్పించడం స్వాగతిస్తున్నాం.250 కోట్ల రూపాయల వర్సిటి ప్రోపర్టీని కాపాడిన గనత వర్సిటి వీసీ ప్రసాదరెడ్డి వారికే దక్కుతుంది. వర్సిటి స్థలాలు ఎవరి మట్టుకు వారు కబ్జాచేస్తే వర్సిటి స్థలాలే ఉండవు, ఇది మంచి పరిణామంగా తెలియజేస్తున్నాం. వర్సిటికి మేలు చేసే ఏ పనికైనా తామంతా ముందుండి సహకరిస్తాంని తెలియజేస్తూన్నాం.ఈసందర్భంగా దన్యవాదాలు తెలియజేస్తున్నాను.

–డాక్టర్ జి. రవికుమార్,
ఎపి యూనివర్శిటిస్ నాన్ టీచింగ్ ఎంప్లాయి యూనియన్, సెక్రటరీ జనరల్



ఆంధ్రవిశ్వవిద్యాలయం స్థలాలను కబ్జాకోరల నుంచి రక్షించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి దన్యవాదాలు, ఎన్నోఎళ్లబట్టి కబ్జాదారుల కోరల్లో ఈ స్థలం ఉండిపోయింది. నేటి కి వర్సిటికి దక్కింది. 250 కోట్లు విలువ చేసే స్థలాలు కాపాడి వర్సిటికి తీసుకు వచ్చిన ఘనత వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికే దక్కిది. వర్సిటి కి మేలు చేసే ఏ పనికైనా తామంతా సహకరిస్తామని తెలిపుతున్నాం.

–పి. అప్పలరాజు,సెక్రటరీ
ఏయూ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్, విశాఖఫట్నం.



ఆంధ్ర విశ్వ విద్యాలయం పూర్వపు భూములు ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే.. ఈ భూములు పరిరక్షించిన ఘనత ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికే చెల్లింది. ఇంత సాహసం ఏ వీసీ ఇంతవరకూ చెయ్యలేదు. చెయ్యలేరు కూడా ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారికి అభినందనలు.

–ఏయూ నాన్ టీచింగ్ స్టాప్

## ఆక్రమిత భూములన్నీ ఆంధ్రవిశ్వవిద్యాలయానివే

నేను ఆథ్ర విశ్వవిద్యాలయం ఉద్యోగంలో చేరినప్పటికే ఈ భూములు ఆక్రమణల్లో ఉన్నాయి. వీటి గురించి, తమ తోటి ఉద్యోగులను సంప్రదించగా ఆ భూముల జోలికి వెళితే చాలా ప్రమాదమని నోరు మూయించిన సంఘటనలు ఉన్నాయి. తప్పని సరిగా ఆ భూములన్నీ ఏయూకు చెందినవే అడంగులలో కూడా భూములు ఏయూకు సంబంధించినవే నని పేర్కొన్నారు. ఈ భూములు పరిరక్షించేందుకు గతంలోనే ప్రహరి నిర్మాణం చేపట్టారని, ఈ గోడను పగులగొట్టి భూములను ఆక్రమించారని పేర్కొన్నారు.ప్రభుత్వ సహకారంతో ఏయూ వీసీ ఆచార్య పి.వ.జి.డి. ప్రసాదరెడ్డి ఆక్రమిత భూములను యూనివర్సిటీ ఆధీనంలోకి తేవడం ప్రశంశనీయం

–కె. దేముడు, ఏయూ ఎస్టేట్ ఆఫీసర్(రిటైర్డ్)

## ఏయూ భూములు స్వాధీనం చేసుకుంటే తప్పేంటి



ఆంధ్ర విశ్వవిద్యాలయం భూములు స్వాధీనం చేసుకుంటే చాలామంది వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని విమర్శించడం దురదృష్టకరం. రూ.250 కోట్ల విలువ గల 2.8 ఎకరాల యూనివర్సిటీ ఆస్తులను వెనక్కు తీసుకొచ్చి, యూనివర్సిటీ చెందే విధంగా కృషి చేశారని ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థులు అందరం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి అండగా ఉంటామన్నారు. కొంత మంది స్వార్థ పరులు భూములు కబ్జా చేయడానికి అవకాశం లేకుండా చేస్తున్నందున యూనివర్సిటీ అధికారులను విమర్శించడం తగదన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటుంటే తప్పేంటని, విమర్శలెందుకని, ప్రశ్నించారు. సర్వత్రా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి భూములు పరిరక్షించడంతో పూర్వ విద్యార్థులు ఉద్యోగులు అందరు స్వాగతిస్తున్నారన్నారు.

–జి. సోమేష్,
ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి



ఆంధ్ర విశ్వ విద్లాయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఎవరూ చేయలేని సాహసం చేసి, ఆక్రమణలలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం ప్రశంసించదగ్గ విషయం. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, డైనమిక్ వైస్ ఛాన్సలర్‌గా అభివర్ణించారు. పోలమాంబ గుడి వద్ద నుండి త్రీ టౌన్ పోలీసు స్టేషన్ వరకూ ఆక్రమణ దారుల నుంచి వర్సిటీ భూమిని తీసుకొని కోట్లాది రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వలన వర్సిటీ ఎంతో మేలు జరిగింది. రాబోయే తరాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో భవన సదుపాయం కల్పించేందుకు ఈ భూములు ఎంతో అవసరమని అనకాపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆక్రమణలలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం పట్ల వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గారికి క్రీడా అసోసియేషన్ తరపున అభినందనలు తెలుపుతున్నాను.

ఏయూ సమాచారం కోసం ఏయూ లుక్స్ చదవండి
ఏయూ లుక్స్ తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
ఈ వెబ్‌సైట్‌ను సందర్శించండి aulooks@andhrauniversity.edu.in

# బార్క్ ఆకృతి సంస్థలతో ఏయూ ఎంఓయూకు ఆసక్తి



**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో చర్చ తారాపూర్‌లోని బార్క్ కేంద్రాన్ని సందర్శించాల్సిందిగా ఏయూ అధికారులకు ఆహ్వానం**

ఏయూ న్యూస్, నవంబర్ : భాభాఅటామిక్ రిసెర్చ్ సెంటర్ (బి.ఎ.ఆర్.కె), ముంబై, ఆకృతి (అధునాతన నాలెడ్జ్ అండ్ రూరల్ టెక్నాలజీ, ఇంప్లిమేటషన్), కెఎంజి గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఏపీ తివారీ రీనేతృత్వంలోని బృందం ఏర్పాటులో ఆంధ్రవిశ్వవిద్యాలయంతో ఎంఓయు కుదుర్చుకోవడానికి ముందుకువచ్చింది. డాక్టర్ అమర్బెనర్జీ, హెడ్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, జి.ఆర్.ఉర్సాల్, శాస్త్రవేత్త, అదనపు డైరెక్టర్ డాక్టర్ ఎస్.సునీల్‌కుమార్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆకృతి కేంద్రం ఏర్పాటుపై చర్చలు/ప్రజెంటేషన్లలో పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో వీరు సమావేశమై చర్చించారు. గ్రామీణ రంగం స్థిరమైన ఆర్థిక వృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధారిత పర్యావరణ అనుకూల కార్యాచరణ ప్రణాళికతో గ్రామాలను బలోపేతంచేయడం ఆకృతి కేంద్రం ప్రధాన లక్ష్యం. ఈప్రెజెంటేషన సందర్భంగా బి.ఎ.ఆర్.కె అధికారులు గ్రామీణ ప్రజలజీవన ప్రమాణాల మెరుగుదలకు అభివృద్ధి చేసిన వివిధ సాంకేతికతలను వివరించారు, వీటిలో డొమస్టిక్ వాటర్ ప్యూరిఫయ్యర్, సాయిల్ ఆర్గానిక్ కార్బన్ టెస్టింగ్ కిట్ ఫోల్డబుల్ సోలార్ డ్రయ్యర్, కిచెన్ వేస్ట్ బేస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, అరటి టిష్యూ కల్చర్ పౌడర్ ఉన్నాయి. గౌరవ వైస్‌ఛాన్సలర్ ఈ ప్రదర్శనలపై సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆకృతికేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంటామని వారికిహామీఇచ్చారు. విజయవంతంగా అమలులో ఉన్న ఆకృతి కేంద్రంపై ప్రాథమిక ఆలోచన చేసేందుకు ముమాబిలోని తారాపూర్ కేంద్రాన్ని సందర్శించాల్సిందిగా బార్క్ అధికారులు ఏయూ అధికారులను ఆహ్వానించారు. ఈసమావేశాలలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ప్రొఫెసర్ కె. సత్యనారాయణరెడ్డి, జియాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ యుగంధరరావు, ఆకృతి నోడల్ అధికారి ఆచార్య హెచ్ పురుషోత్తం, ఐపీఆర్ ఛైర్‌ప్రొఫెసర్ ఆచార్య ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ రిపబ్లిక్ క్యాంపునకు ఏడుగురు ఏయూ విద్యార్థులు ఎంపిక

**అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**




ఏయూ న్యూస్, నవంబర్ : జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ క్యాంపునకు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి హాజరువుతున్న ఏడుగురు విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 20 నుంచి 29 వరకు గుజరాత్‌లోని సర్దార్ పటేల్ యూనివర్సిటీలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఏయూవిద్యార్థులు ఎంపికకావడంపట్ల వీసీఆచార్య ప్రసాద్రెడ్డిహర్షం వ్యక్తంచేశారు. ఇటువంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ జాతీయ సేవాపథకం సమన్వయ కర్త ఆచార్య ఎస్.హరినాథ్‌పాల్గొన్నారు.

# సమాజంలో విలువలు పరిరక్షించేది తత్వశాస్త్రమే

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**




ఏయూ న్యూస్, నవంబంర్ : సమాజంలో విలువలను పరిరక్షించేది తత్వశాస్త్రమేనని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాద్రెడ్డి అన్నారు. ఈరోజు ప్రపంచతత్వశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆర్ట్స్ కళాశాలలోని తత్వశాస్త్ర విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక ప్రగతి మానవుని ప్రశ్నించే విధంగా పెరుగుతోందని చెప్పారు. విలువలు లోపించిన వ్యవస్థ సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా, అదివినాశనానికే దారితీస్తుందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం తత్వశాస్త్ర విభాగం విలువల పరిరక్షణ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. తత్వశాస్త్ర విభాగం విశ్రాంత ఆచార్యులు కేఆర్ రజని మాట్లాడుతూ ప్రపంచశాంతికి మానవ ఆలోచనలు దోహదకారిగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. విభాగ విశ్రాంత ఆచార్యులు ఐసిపిఆర్ సీనియర్ ఫెలో ఆచార్య ఎంవీ కృష్ణయ్య ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వేదాంతంపై జరిగిన అధ్యయ నాలు అనేఅంశంపై ప్రసంగించారు. విభాగాధిపతి ఆచార్య వి. వెంకట్రావు మాట్లాడుతూ ఇండియన్ కౌన్సిల్ ఫర్ ఫిలాసఫీకల్ రీసెర్చ్ న్యూఢిల్లీ వారు తత్వశాస్త్ర విభాగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. డిగ్రీ స్థాయిలో కళాశాలల్లో తత్వశాస్త్ర ప్రాధాన్యతను తెలియజేసే కార్యక్రమాలను రేపటి నుంచి నిర్వహిస్తామనిచెప్పారు. ఫిలాసాఫికల్ కౌన్సెలింగ్‌లో పీజీ డిప్లమో కోర్సు అందిస్తా మని తెలిపారు. నేడు సాంకే తికతకు విలువలు జోడించాల్సిన అవసరం ఉందనిఅన్నారు. కార్యక్ర మంలో విభాగం ఆచార్యులు, అధ్యాపకులు, పరి శోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఏయూ న్యూస్, నవంబంర్ : ఈ రోజుల్లో సెమినార్‌ల ప్రాముఖ్యత పెరిగింది. సెమినార్‌ల పాత్ర మరియు జ్ఞానాన్ని పంచుకోవడంలో సెమినార్‌లు ఎలా ముఖ్యమై నవి మరియు ఈవెంట్‌కు సంబంధించిన ఇతర సంబంధిత సమాచారంపై ముఖ్యమైన గమనికతో ఈరోజు ఈవెంట్‌ను గౌరవ చీఫ్ లైబ్రేరియన్, ప్రొఫెసర్.పి.వెంకటేశ్వర్లు గారు ప్రారంభించారు. డాక్టర్ వి.ఎస్. కృష్ణ లైబ్రరీ, ఏయూ వారు ఈ ఇండెక్సింగ్ డేటాబేస్ వెబ్ ఆఫ్ సైన్స్‌లో ప్రొఫెషనల్, సొల్యూషన్ కన్సల్టెంట్ పి.జస్వంత్ ద్వారా "సైటేషన్ ఇండెక్స్ డేటాబేస్‌పై యూజర్ అవేర్‌నెస్ సెషన్" అనే రెండు అంశాలపై మూడవ రోజు సెమినార్‌ను నిర్వహించారు. సాహిత్య సమీక్ష, వెబ్ ఆఫ్ సైన్స్ డేటాబేస్‌లో అందుబాటులో ఉన్న ఇతర అధునాతన శోధన పద్ధతులకు సంబంధించిన ప్రతిదాన్ని వివరించాడు. పీజీ, అండ్ పీహెచ్‌డీ పండితులకు వారి పరిశోధనలను మరింతగా కొనసాగించ డానికి ఇది చాలా ఉపయోగకరం గా ఉంటుంది. డేటాబేస్‌లో అందుబాటులో ఉన్న వివిధ రకాల ఫిల్టర్‌లను ఉపయోగించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ పరిశోధన కథనాన్ని లేదా కేస్ స్టడీని సులభంగా కనుగొనవచ్చు. ఈ డేటాబేస్‌లను ఉపయోగించి వారు కొత్త సమస్యను కనుగొంటారు లేదా వారి సమస్య ప్రకటనలను సమీక్షించవచ్చు. చివరిగా కానీ, ఆంధ్రా యూనివర్సిటీకి వెబ్ ఆఫ్ సైన్స్ మరియు ఇతర విద్వాంసుల వ్యాసాలకు యాక్సెస్ లభ్యతపై ఆయన చెప్పారు. తర్వాత సెషన్‌లో "ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్" అనే అంశంపై మరో కీలకమైన వక్తిచే కేటాయించబడింది, ప్రొఫెసర్ ఏఆర్‌డీ ప్రసాద్, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, బెంగళూరు మాజీ అధిపతి. ఓఆర్‌సిఐడి వంటి విభిన్న సాధనాలను ఉపయోగించడం ద్వారా పరిశోధకుల కోసం పూర్తిగా ఉపయోగించే ఓపెన్ రిసోర్స్ గురించి ఆయన వివరించారు. భారతదేశంలోని విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న బహిరంగ వనరులను ఎలా ఉపయోగించు కోవడం లేదని ఆయన తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తరువాత, అతను ఈ ఉచిత వనరులను ఎలా చేరుకోవాలో మరియు వీటిని డౌన్‌లోడ్ చేసుకోవడం మరియు ఇతర పీర్ గ్రూపులను ఎలా పంచుకోవాలో వివరించాడు. వనరుల భాగస్వామ్యం, పారదర్శకత మరియు పునర్వినియోగం రూపంలో ఓపెన్ యాక్సెస్ సహాయపడుతుందని ఆయన పంచుకున్నారు. స్వయం, స్వయం ప్రభ వంటి ప్రభుత్వ ఉచిత వనరుల సైట్‌లు మరియు ఉన్నత విద్య ప్రమా ణాల పెంపునకు సహాయపడే ఇతర ప్రభుత్వ ఉచిత వనరులపై కూడా మాట్లాడారు. లైబ్రేరియన్ ప్రొఫెసర్. పి.వెంకటేశ్వర్లు ఇద్దరు రిసోర్స్ పర్సన్లు ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణ మోహన్ గారిని కలిశారు మరియు పండితులకు, విద్యార్థులకు మరియు లైబ్రరీ నిపుణులకు ఉపయోగకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గౌరవ లైబ్రేరియన్‌ను అభినందించారు.

# 2008లోనే హీరో కృష్ణకు ఏయూ డాక్టరేట్

2008లో ఏయూ స్నాతకోత్సవ మందిరంలో జరిగిన కార్యక్రమంలో హీరో కృష్ణకు ఏయూ కళా ప్రపూర్ణ గౌరవ డాక్టరేట్‌ను ప్రసాదించింది. ఈ కార్యక్రమానికి విజయనిర్మలతో కలసి పాల్గొన్నారు. అప్పటి జాతీయ నాలెడ్జి కమిషన్ ఛైర్మన్ శ్యామ్ పిట్రోడా సమక్షంలో ఏయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. హీరో కృష్ణ మృతి సందర్భంగా అప్పటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి హీరో కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతా పం వ్యక్తం చేశారు. – ఏయూ న్యూస్



## ఏయూ పూర్వ విద్యార్థుల వార్షికోత్సవం

▶▶ మొదటి పేజీ తరువాయి




ఎన్.ఆర్ నారాయణ మూర్తి హాజరవుతున్నారన్నారు. ప్రత్యేక అతిధిగా అవంతి ఫీడ్స్ లిమిటెడ్ సిఎండి ఏ.ఇంద్ర కుమార్ హాజరవుతారు. సమావేశానికి ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక అద్యక్షులు, జిఎంఆర్ సంస్థల అధినేత జి.ఎం. రావు (జిఎంఆర్) అధ్యక్షత వహిస్తారు. దేశం గర్వించే సంస్థ ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు ఎన్.ఆర్ నారాయణ మూర్తి ఒక రోజు మెత్తం ఏయూలో పర్యటిస్తారని, ఏయూలో నెలకొల్పిన ఇంక్యుబేషన్ సెంటర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఫార్మశీ విభాగం, అమెరికన్ కార్నర్ వంటివి సందర్శిస్తారన్నారు. విశాఖలో ఇటీవల ఇన్ఫోసిస్ సంస్థ సేవలు ప్రారంభం కావడం, యువతకు రోల్ మోడల్‌గా నిలుస్తున్న వ్యక్తి ఏయూ ముఖ్య అతిధిగా హాజరు కావడం ఏయూకు గర్వకారణంగా నిలుస్తోందన్నారు. త్వరలో ఇథియోపియాలో ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. 2023 ఏప్రియల్ 26 నుంచి ఏయూ శతాబ్ది ఉత్సవాల సమారోహణ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. 2025 ఏప్రియల్ 26 నుంచి శతాబ్ది సంవత్సరం ఉత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమ వివరాలతో కూడిన పోస్టర్‌ను వీసీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షులు ఆచార్య బీల సత్యనారాయణ, ఉపాద్యక్షులు ఏ.మన్మోహన్, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్,జనరల్ సెక్రటరీ ఆచార్య బి.మోహన వెంకట రామ్, సంయుక్త కార్యదర్శి కుమార్ రాజ, జిఎంఆర్ ప్రతినిధులు రామకృష్ణ, భువన, తదితరులు పాల్గొన్నారు.

## అందమైన భవిష్యత్తుకు బాటలు వేయండి

▶▶ మొదటి పేజీ తరువాయి



విద్యార్థులకు సౌండ్ ఇంజనీరింగ్ వంటి మనసుకు నచ్చిన కోర్సులు చేసే అవకాశం కల్పిస్తామన్నారు.

మి అండ్ మై ప్లాంట్....

ప్రథమ సంవత్సరంలో చేరిన ప్రతీ విద్యార్థి ఒక మెక్కను నాటి సంరక్షించే బాధ్యత స్వీకరించాలని సూచించారు. మెక్కను, ట్రీ గార్డ్‌ను ఏయూ అందిస్తుందన్నారు. విద్యార్థి నాటి సంరక్షించిన మెక్కవద్ద వారి పేర్లు పెడతామన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, విభాగాధిపతులు పాల్గొన్నారు. విద్యార్థులకు విభాగాల వారీగా కోర్సులపై అవగాహన కల్పించారు.

## నిరంతర అభ్యంతరంతోనే అభివృద్ధి




ఏయూ న్యూస్, నవంబర్ : నిరంతర అభ్యంతరంతో అభివృద్ధిసాధ్యపడుతుందని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకలపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్రెడ్డి అన్నారు. నవంబర్ 16న కళాశాల వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో అంతర్జాతీయ జిఐఎస్‌డేని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సదస్సును ఆయనప్రారంభించారు. ఈసందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నేడు మనఆలోచనలే మనకుగుర్తింపుని, అవకాశాలను అందిస్తున్నాయనే వాస్తవాన్ని యువతగ్రహించాల అన్నారు. ఆలోచనలను వ్యాపారంగా మార్చుకునే దిశగా అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు యువత నిరంతరం తమనైపుణ్యాలను పెంపొందించుకోవడాని కికృషిచేయాలని చెప్పారు. యువత ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా, ఉపాధిని సృష్టించే స్థాయికి ఎదగాలని రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ఈలక్ష్యాన్ని చేరుకునే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేస్తున్న విధానాన్ని విద్యార్థులకు వివరించారు. జియోఇంజనీరింగ్ విభాగం అద్వితీయమైన ప్రగతిని సాధించిందని హర్షం వ్యక్తంచేశారు. త్వరలో సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీని ఏయూలో ఏర్పాటుచేస్తున్నామని ప్రకటించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నామని వీటిని విభాగ విద్యార్థులు సద్వినియోగంచేసుకోవాలని ఆయనచెప్పారు. సహజ వనరుల సంరక్షణ, వాతావరణ మార్పులను గుర్తించడం ఎంతో అవసరమని విద్యావంతులు ఈబాధ్యతను స్వీకరించాలనిచెప్పారు.

విభాగాధిపతి ఆచార్య వజీర్ మహమ్మద్ మాట్లాడుతూ తమవిభాగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని వర్తమాన సమాజానిక అనుగుణంగా కరికులంలో సైతం తగిన మార్పులు తీసుకు వస్తున్న విధానాన్ని వివరించారు. ఏయూ అధికారులు అందించిన సహకారంతో విభాగంలో తరగతిగదులు, ప్రయోగశాలలు, భవననిర్మాణ, మరమ్మత్తులు అధునాతన టాయిలెట్స్ రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభిన్న మౌలిక వసతులను పెంపొందిస్తామని, వీటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నవ్య ఆలోచనలతో పనిచేస్తూవిద్యార్థులు తమసామర్థ్యాలను రుజువు చేసు కోవాలని చెప్పారు.

ఐఐఐటి శ్రీకాకుళం సంచాలకులు ఆచార్య పి.జగదీశ్వర్రావు మాట్లాడుతూ జియోగ్రాఫిక ఇన్ఫర్మేషన్‌సిస్టం భవిష్యత్తులో అద్భుతాలను చేసిచూపుతుందన్నారు. సాటిలైట్లకు ప్రత్యామ్నాయంగా గ్రోన్లు నిలుస్తాయని చెప్పారు. స్పేస్టెక్నాలజీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రత్యేక అతిథి డాక్టర్ అర్జిత్‌రాయ్ మాట్లాడుతూ నిరంతరం సమాజంలో మార్పులు జరుగుతుంటాయని, వీటిని ఆకలింపు చేసుకుంటూ విద్యార్థులు తమను తాము మెరుగుపరుచు కోవాల నిచెప్పారు. జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో ఆచార్యఅమ్మినీడు తదితరులు ప్రసంగించారు. అనంతరం డ్రోన్ సర్వే కోర్సును పూర్తిచేసిన విద్యార్థులకు విసి ఆచార్య ప్రసాదరెడ్డిస్వయంగా సర్టిఫికెట్లను అందజేశారు.

## వాగెనింగెవ్ యూనివర్సిటీ తో కలసి పనిచేసేందుకు చర్చలు



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని నెదర్లాండ్స్ వాగెనింగెన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్ ప్రతినిధులు బృందం నవంబర్ 17న సందర్శించారు. ముందుగా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. రెండు విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా కలిసి పనిచేయడానికి చర్చించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ, వ్యవసాయ రంగాలలో కలసి పనిచేయా లని ప్రతిపాదించారు. విశాఖను ఆనుకొని ఉన్న తూర్పు కనుమలు అతిపెద్ద ప్రకృతి వనరుగా నిలుస్తున్నాయని చెప్పారు. గిరిజనుల వద్ద ఎంతో విలువైన పరిజ్ఞానం ఉందని వీరికి కొంత నైపుణ్యాలను అందిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. త్వరలో తాము పాడేరు కేంద్రంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సాధారణ కోర్సులకు భిన్నంగా గిరిజన విద్యార్థులకు కొంత నైనుణ్యాలను, ఉపాధి, వ్యాపార అవకాశాలను కల్పించే దిశగా ఈ కేంద్రం పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని వివరించారు. రెండు విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేసే విధంగా రాష్ట్రానికి ఉపయుక్తంగా నిలిచే దిశగా ఒక ప్రణాళిక ప్రతిపాదన సిద్ధం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి పంపిద్దామని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫార్మసీ, ఫుడ్ టెక్నాలజీ రంగాలకు అందిస్తున్న ప్రాధాన్యత, ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్ వివరాలను వీసీ స్వయంగా వివరించారు. మల్టీ డిసిప్లినరీ యూనివర్సిటీగా ఉన్న ఏయూ యువతను పారిశ్రామిక వేత్తలుగా నిలపడానికి పనిచేస్తుందని చెప్పారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ కోర్సును బీటెక్ స్థాయిలో అందిస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయం సామర్థ్యాలను తెలుసుకుంటూ పనిచేయడానికి, తమతో కలిసి రావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, డాక్టర్ లారెన్స్ జోన్స్- వాల్టర్, ప్రోగ్రావమ్ డైరెక్టర్ నేచర్ ఇన్‌క్లూజివ్ ట్రాన్సిషన్స్, వాగెనింగ్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్ కళ్యాణ చక్రవర్తి గుంటుబోయిన, అకౌంట్ మేనేజర్, ఆసియా, వాగెనింగ్‌న్ విశ్వవిద్యాలయం అండ్ పరిశోధన, ప్రొఫెసర్ ఎడ్వర్డ్ హెచ్ హుయిజ్‌టెన్స్, ప్రొఫెసర్ అండ్ ఛైర్, కల్చరల్ జియోగ్రఫీ రీసెర్చ్ గ్రూప్ వాగెనింగెన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్, డాక్టర్ అరుణ్ ప్రతిహస్ట్, సీనియర్ డాటా సైంటిస్ట్, ఎర్త్ అబ్జర్వేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇన్ఫర్మేటిక్స్, వాగెనింగెన్ యూనివర్సిటీ అండ్ రీసెర్చ్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విదేశీ ప్రతినిధులను సత్కరించారు.

## దువ్వూరి స్మారక పురస్కార గ్రహీత ఆచార్య శోభశ్రీకి అభినందనలు



ఏయూ న్యూస్, నవంబర్ : దువ్వూరి స్మారక పురస్కారం 2022ను అందుకున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ఆచార్య టి శోభశ్రీ ని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి అభినందించారు. ఈరోజు తన కార్యాలయంలో ఆచార్య శోభ శ్రీ ని అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్య, సేవా రంగాలకు ఆచార్య శోభ శ్రీ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితులలో అనేకమందికి సహాయ సహకారాలు అందించిన ఆమె సేవలను గుర్తిస్తూ పురస్కారం అందించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలను ఆచార్య శోభ శ్రీ అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇటీవల కడియం లో నిర్వహించిన దువ్వూరి సుబ్బమ్మ జయంతి వేడుకలలో ఆచార్య శోభ శ్రీ కి దువ్వూరి స్మారక పురస్కారాన్ని నిర్వాహకులు అందజేశారు



# ఏయూను సందర్శించిన గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శేషగిరిరావు



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం. శేషగిరిరావు ఆగస్టు 15న సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ శేషగిరి రావుకు జ్ఞాపిక అందజేసి, దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ గ్రంథాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల డిజిటలైజేషన్ అవసరం

**సమాచారం ఎక్కడనుంచయినా పొందే అవకాశం**
**ప్రతీ గ్రామంలో డిజిటల్ లైబ్రరీ సదుపాయం లక్ష్యం**
**ఏపి గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ ఎం.శేషగిరి రావు**

ఏయూ న్యూస్, నవంబర్ : గ్రంథాలయాల డిజిటలైజేష్ ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.శేషగిరి రావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన సదస్సులో ఆయన 'గ్రంథాలయాల ప్రాధాన్యత-డిజిటలైజేషన్' అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం-మన గ్రంథాలయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నవిధానం వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా డిజిటల్ లైబ్రరీలు స్థాపించాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారన్నారు. ప్రతీ గ్రామంలో వీటిని ఏర్పాటు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తద్వారా జ్ఞానాన్ని ఎక్కడనుంచయినా మారుమూల గ్రామాలకు సైతం చేరువ చేయడం సాధ్యపడుతుందన్నారు. తరగతి గది బోధనలో సైతం నేడు సాంకేతికత చేరిందన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయుక్తంగా జ్ఞానాన్ని డిజిటల్ రూపంలో బద్రపరచడం ఎంతో అవసం మన్నారు. డిజిటల్ పుస్తకాలను తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. నిరంతరం విద్యార్థులకు గ్రంథాలయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. వైవిధ్యమైన, అత్యాధునిక జ్ఞానాన్ని నేటి తరానికి అందించే ప్రయత్నం జరగాలన్నారు. వాస్తవాలను, వర్త మాన సమాచారాన్ని అందించే వేదికలుగా గ్రంథాలయాలు నిలుస్తున్నాయన్నారు. జ్ఞాన కేంద్రాలుగా గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. గ్రంథాలయ రహిత సమాజాన్ని ఊహించడం సాధ్యపడదన్నారు.




కార్యక్రమంలో భాగంగా ఎన్‌డిఎల్‌ఐ చీఫ్ లైబ్రేరియన్ డాక్టర్ బి.సూత్రధర్ డిజిటల్ లైబ్రరీల అవసరాన్ని తెలియజేశారు. ఏయూ గ్రంథాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞానాన్ని అందించే కేంద్రాలు గ్రంథాలయాలు

▶▶ మొదటి పేజీ తరువాయి

హర్షణీయమన్నారు. అదే విధంగా పీహెచ్‌డి థీసిస్‌లు డిజిటలైజేషన్ చేసి శోధ్‌గంగ వెబ్‌సైట్‌లో ఉంచడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో దీనిలో ఏయూకు 9వ ర్యాంక్ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం నాక్ నిపుణుల బృందం ఏయూను సందర్శిస్తుందని, దీనికి అనుగుణంగా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతికతను మేళవిస్తూ విద్యార్థులకు మరింత చేరువగా గ్రంథాలయ సేవలను తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఏయూ విద్యార్థులకు సివిల్స్‌కు సిద్ధమయ్యే విధంగా వారికి అవసరమైన శిక్షణ అందించే ఆలోచన ఉందన్నారు. వనరులను పూర్తిస్తాయిలో సద్వినియోగం చేస్తూ ఈ కంటెంట్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉంచడం జరగుతుందన్నారు.

గత రెండు సంవత్సరాలుగా డాక్టర్ వి.ఎస్.కృష్ణా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రంథాలయాధికారి ఆచార్య పి.వెంకటేశ్వర్లు వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అరుదైన పుస్తకాల ప్రదర్శనను వీసీ ప్రారంభించి తిలకించారు.




# ఏయూను సందర్శించిన యు.ఎస్.ఎ ఆచార్యులు ఉమేష్ గర్గ్



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయంను యుఎస్ఏ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగం ఆచార్యులు ఉమేష్ గర్గ్ ఈ నెల 19న ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగంను సందర్శించారు. విద్యార్తులకు అటామిక్ న్యూక్లియర్ నుంచి నక్షత్రాల వరకూ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పాఠ్యాంశ బోధన చేశారు. శాస్త్రీయ పత్రాలు, పరిశోధన నివేదికలు రాయడంలో, పరిశోధన పండితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. న్యూక్లియర్ పరిశోధనా విభాగపు అద్యాపకులు డాక్టర్ పి.మధుసూధనరావు, డాక్టర్ పి.వి. లక్ష్మణరావు, డాక్టర్ ఎస్. అప్పన్న బాబు, డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.ఎన్ లక్ష్మి, డాక్టర్ పి.వి. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిన మర్యాదపూర్వకంగా ఆచార్య ఉమేష్ గర్గ్ కలిశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డి, ఆచార్య ఉమేష్ గర్గ్‌ను సత్కరించారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టర్ వి.ఎస్ కృష్ణ లైబ్రరీ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎస్ కృష్ణ గ్రంథాలయంలో వివిధ ఆచార్యులతో పరిశోధకులకు విద్యార్థులకు ప్రతి రోజు ఒక సదస్సు నిర్వహిస్తున్నారు. విభిన్న రీతులలో జరిగే సదస్సులలో జె-గేట్ పరిశోధన ఆవిష్కరణ సాధనం పై రవిశంకర్ పాఠ్యాంశ బోధన చేశారు. పరిశోధన భాష, ఎప్పటికప్పుడు మూర్పు వస్తుందని, అధ్యయనాలలో వేగవంతమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. డాటా లభ్యత కారణంగా పరిశోధకులు తమ సాహిత్య సమీక్షను పూర్తి చేయడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. గౌరవ గ్రంథాలయాధికారి ప్రొఫెసర్ పి. వెంకటేశ్వరులు అధ్యక్షత వహించి, పరిశోధనను శులభంగా ఎలా చేయాలి అనే అంశంపై వివరించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో కలిసి రవిశంకర్ అభినందనలు తెలిపారు.




ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని బార్ కౌన్సిల్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల అన్యాక్రాంతమైన ఏయూ స్థలాలను పరిరక్షించి, ఏయూకు మరళా తీసుకు రావడంపట్ల బార్ కౌన్సిల్ ప్రతినిధులు ప్రశంసించారు. -ఏయూ న్యూస్

# ఏయూ హైస్కూల్‌లో ఎస్.జి.పి జిల్లా యోగా ఎంపికలు



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ హైస్కూల్‌లో విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా యోగా ఎంపికలు నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం సలోమి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎ.గౌరీ శంకరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కె. సతీష్, ఎస్.జి.ఎఫ్ జిల్లా సెక్రటరీ సీహెచ్ వెంకటరెడ్డి, జిల్లా నలు మూలల నుండి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు, యోగా క్రీడాకారులు సెలక్షన్ ఆర్గనైజర్ ఎన్.ఎస్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.








ఆంధ్రా యూనివర్సిటీ అంతర్ కళాశాలల చదరంగం పోటీలు సమతా కళాశాలలో శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పురుషుల, మహిళల, ఇంటర్ కాలేజియేట్ చదరంగం పోటీలలో పాల్గొన్న కళాశాలల విద్యార్థులను అభినందించారు. ఎంవిపి సమతా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. విజయా రవీంద్ర కళాశాల డైరెక్టర్ ఆచార్య శ్రీనివాసరావు ఏయూ వ్యాయామ విద్యా విభాగ డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్, కళాశాల పీడీ జి.రామకృష్ణ, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్‌కళాశాలల చదరంగం పోటీలు ప్రారంభించిన ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత








## అంతర్జాతీయ మహిళా వసతి గృహంలో విదేశీ విద్యార్థులు మొక్కలు నాటుతున్న దృశ్యం

*ఏయూ న్యూస్, ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర్జాతీయ మహిళా వసతి గృహంలో విదేశీ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చీఫ్ వార్డెన్ డాక్టర్ ఆశా ఇమ్మానియేల్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి మొక్కలు నాటాలన్నారు. హాస్టల్ ప్రాంగణంలో మొక్కలు నాటాలని ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సూచించారన్నారు. విదేశీ విద్యార్థులు సహాకారంతో ఈ ప్లాంటేష న్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ ఆషా ఇమ్మానియల్ రాజు, వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం, విద్యార్థులు పాల్గోన్నారు. ఈసందర్భంగాచీఫ్‌వార్డెన్ ఆషా మ్మానియల్ రాజ్ విద్యార్థులను అభినందించారు.*



## చదరంగంలో పోటీల్లో విజేతలకు బ హుమతి అందజేస్తున్నా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్

ఏయూ న్యూస్ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంటర్ కాలిజియట్ చదరంగం పోటీలు ఎంవిపి సమతా కళాశాలలో శుక్రవారం జరిగాయి. ఈపోటీల్లో ఏయూ ఎఫిలియేషన్ కళాశాలలకు చెందిన డిగ్రీ కళాశాలల క్రీడాకారులు పాల్గోన్నారు. ఈసందర్భంగా విజేతలకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ బహుమతి ప్రధానంచేసారు. మహిళల విభాగంలో అనిట్స్ ప్రధమ స్థానం, జివిపి ద్వితీయ స్థానం, విశాఖ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల తృతీయ స్తానంలో నిల్చాయి. పురుషుల విభాగంలో సమతా ప్రధమ స్తానం, అనిల్ నీరుకోండ ద్వితీయ స్థానం, జివిపి ఇంజనీరింగ్ తృతీయ స్తానంలో నిల్చాయి. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, తదితరులు పాల్గోన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422